2 నుండి 19 సంవత్సరాల లోపు బాల బాలికలు
తప్పనిసరిగా నులి పురుగుల మందులు వేసుకోవాలి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

క్రీడల్లో రాణించే వారినీ ప్రోత్సహిస్తాం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 225 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 12 ఆగస్టు 2025

## 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తం

**ఎంపిల ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ**

**ర్యాలీని అడ్డుకుని బస్సుల్లో తరలించిన పోలీసులు**



**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** బిహార్‌లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని దిల్లీలో విపక్ష ఎంపీలు చేపట్టిన 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతంగా మారింది. ఈ ర్యాలీకి అనుమతి మిగతా2లో...

## ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

**- కొత్త సముదాయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ఎంపీల నివాస సముదాయాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో కలిసి మోడీ ఎంపీల ఫ్లాట్లు మిగతా2లో...

## సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

**రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం ద్వారా సాయం**

**మెయిన్స్‌కు ఎంపికైన వారికి లక్ష చెక్కు అందించిన భట్టి**



**హైదరాబాద్,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద సివిల్స్-2025లో మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులకు రూ.లక్ష చెక్కులను మంత్రి కోమటిరెడ్డితో కలిసి ఆయన పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా అభ్యర్థులకు సాయం అందిస్తామన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా రెండో సంవత్సరం అమలుచేస్తున్నామన్నారు. సివిల్స్ అభ్యర్థులు పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు.ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదని, సమాజానికి అందించే ఓ బాధ్యత అనిభట్టి విక్రమార్క అన్నారు. మానవ వనరులు అత్యంత బలమైన పెట్టుబడి అని, మానవ వనరులకు మంచి తర్ఫీదు మిగతా2లో...



## సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

**బిసి రిజర్వేషన్లు, తాజా రాజకీయాలపై చర్చ**

**హైదరాబాద్,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** తాజా రీజకాయ పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై గంటన్నరకుపైగా సాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృత్రంగా తీసుకెళ్లడంపై నేతలిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ నెల 16 లేదా 17 తేదీల్లో పీసీసీ, పీఏసీ భేటీ ఉండే అవకాశం ఉంది. ఈ సమావేశంలో మెజారిటీ- నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని నేతలు నిర్ణయించారు. మిగతా2లో...

## కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

**మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు**

**స్పీకర్ పరిధిలో ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం**

**మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**



**కరీంనగర్,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** మేడిగడ్డ ప్రాజెక్ట్ లాంటి సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా ముందుకెళ్తామని తెలిపారు. మేడిగడ్డ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై సిట్ దర్యాప్తు చేస్తోందన్నారు. ఈ కేసులో ఎవరెవరిని విచారణకి పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో రాజకీయ జోక్యం లేదని స్పష్టత ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌పై అధికారులే విచారణ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌తో లోపాయికారిగా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. మిగతా2లో...




## నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

**రెండోదశలో 476 పార్టీలను గుర్తించిన ఇసి**

**న్యూఢిల్లీ,11 (పీసీడబ్ల్యూ న్యూస్):** చట్టబద్ధతను పాటించని రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు- కేంద్ర ఎన్నికల మిగతా2లో...

## లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులు ఆమోదం



**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** విపక్షాల నుంచి సర్‌పై నిరసనలు గందరగోళం నడుమనే లోక్‌సభలో సోమవారం మొత్తం నాలుగు కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. రెండు ఆదాయపు పన్ను పన్నుల వసూళ్లకు సంబంధించినవి, మరో రెండు క్రీడావిధానాల సంస్కరణల పరిధిలోకి వచ్చేవి. పన్నుల విధింపు సంబంధిత ఇన్‌కం టాక్స్ (నెంబరు 2) ,పన్నుల విధింపునకు సంబంధించిన టాక్సేషన్ లాస్ (సవరణ) బిల్లు ఇప్పుడు సభామోదం దక్కించుకున్నాయి. సోమవారం ఉదయం సభ ఆరంభం కాగానే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ రెండు బిల్లులను సభలో ప్రవేశపెట్టారు. దేశంలో అమలులో ఉన్న ఆదాయపు పన్ను బిల్లు 1961 నాటి ఆదాయ పన్ను చట్టం నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఈ చట్టాన్ని సవరించి , సరైన విధంగా పటిష్టం చేసేందుకు ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లు తీసుకువచ్చారు. ఈ బిల్లు మిగతా2లో...

## సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

**షూటింగ్‌ల నిలిపివేత సరైన నిర్ణయం కాదు**

**కలసి చర్చించుకోవాలని కార్మికు సంఘాలకు మంత్రి సూచన**




**హైదరాబాద్,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పట్టు విడుపులతో ఉండాలని నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. ఒకరి ఇబ్బందులను మరొకరు అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కమిటీ- ఏర్పాటు- చేసుకోవాలని.. నిర్మాతలు, ఫెడరేషన్ ప్రతి నిధులు మంగళవారం మరోసారి చర్చించుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని దిల్ రాజుకు మంత్రి సూచించారు. సినీ కార్మికుల మిగతా2లో...

## ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

**కాళేశ్వరం నివేదిక తదితర అంశాలపై చర్చ**

**బిజెపిలో విలీనం అంటూ వస్తున్న వార్తలపైనా ఆరా**




**గజ్వేల్,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం నివేదక తరవాత మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ వరుసగా పార్టీ ముఖ్యులతో భేటీ అవుతున్నారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన మిగతా2లో...



## వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

**హెచ్చరిక జారీ చేసిన భారత వాతావరణ శాఖ**

**న్యూఢిల్లీ,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా వాతావరణం మళ్లీ ఒక్కసారిగా మారిపోతోంది. ఈ క్రమంలోనే భారత వాతావరణ శాఖ దేశంలోని పలు రాష్ట్రాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో మిగతా2లో...

## కాగ్ త్రైమాసిక నివేదిక

**ఆదాయం తగ్గడంపై కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగ్ క్వార్టర్లీ రిపోర్టుపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. కాగ్ త్రైమాసిక నివేదిక ప్రకారం రాష్ట్ర ఆదాయం బాగా తగ్గిందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆదా యం తగ్గడం ప్రమాద ఘంటికలను మోగి స్తోం ది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో ఆర్థిక రంగం దెబ్బతింటోంది. ఆరు గ్యారెంటీ-ల కాంగ్రెస్ హామీ.. ఆర్థిక రంగానికి నష్టం మిగతా2లో...

# 'పార్లమెంట్ టు ఈసీ' ర్యాలీ ఉద్రిక్తతం

(మొదటి పేజీ తరువాయి)

లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు బారికేడ్లు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.బిహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి ఎంపీలు ఈ ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి బయల్దేరారు. గత లోక్‌సభ ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందంటూ ఎంపీలు నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్ యాదవ్ సహా దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ విపక్ష ఎంపీలు పాల్గొన్నారు. అయితే.. ఈ ర్యాలీకి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకపోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. సంసద్ మార్గ్‌లో భారీగా పోలీసులు మోహరించారు. ఈ రహదారిని బ్లాక్ చేసి బారికేడ్లు పెట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అఖిలేశ్ యాదవ్ సహా కొంతమంది ఎంపీలు బారికేడ్లు దూకేందుకు యత్నించారు. వాటిపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని నిలువరించారు. విపక్ష ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని బస్సుల్లో అక్కడి నుంచి తరలించారు.పార్లమెంట్ భవన్ నుంచి ఈసీ ఆఫీస్‌కు మార్చ్ చేపట్టింది. విపక్ష ఎంపీలంతా ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్రానికి, ఈసీకి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారు. వ్యతిరేక నినాదాలు చేశారు. అయితే అనుమతి లేదంటూ బారికేడ్ల దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో ఎంపీలు వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంతలో మహిళా ఎంపీలు, అఖిలేష్ యాదవ్ బారికేడ్లు దూకే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉంటే ఆశ్చర్యంలో కాంగ్రెస్‌తో అంటీముట్టనట్టుగా ఉండే శశిథరూర్ అనూహ్యంగా రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. మరోవైపు, బిహార్ సమగ్ర సవరణ సర్వే సహా పలు అంశాలపై మాట్లాడేందుకు సమయం ఇవ్వాలని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఈసీకి లేఖ రాశారు. ఇందుకు అనుమతించిన కేంద్ర ఎన్నికల సంఘం.. విపక్షాలతో భేటీకి అంగీకరించింది

# ఎంపిలకు మరో కొత్త నివాస సముదాయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. ఇకపై ఎంపీల కొత్త నివాసాల్లో ఎటువంటి సమస్యలు ఎదుర్కోరని.. పనిపై ఎక్కువ దృష్టి పెడతారని చెప్పారు. అద్దె భవనాల నుంచి పని చేసే మంత్రిత్వ శాఖల అద్దె ఏటా రూ.1,500 కోట్లు- ఖర్చు అవుతుందని చెప్పారు. అలాగే ఎంపీలకు కూడా సరైన నివాసాలు లేకపోవడంతో ప్రభుత్వ ఖర్చులు కూడా చాలా ఎక్కువగా అవుతున్నాయని వెల్లడించారు. నివాసాల కొరత ఉండడంతో 2014 నుంచి 2024 వరకు దాదాపు 350 మంది ఎంపీలకు కొత్త నివాసాలు నిర్మించినట్లు- తెలిపారు. తాజాగా నిర్మించిన బహుళ అంతస్తుల భవనంలో 184 మందికి పైగా ఎంపీలు కలిసి నివాసం ఉండొచ్చని చెప్పారు. ఢిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో కొత్త నివాస సముదాయాన్ని నిర్మించారు. -టైప్-÷ఎఒఒలో భాగంగా 184 ఫ్లాట్లతో బహుళ అంతస్తులతో ఈ నిర్మాణం చేపట్టారు. సోమవారం ఈ నివాసాన్ని ప్రారంభించే ముందు ప్రాంగణంలో సింధూర మొక్కను మోడీ నాటారు. అనంతరం కార్మికులతో సంభాషించారు. ప్రతీ ఫ్లాట్ చాలా విశాలంగా నిర్మించినట్లు తెలుస్తోంది.ఈ భవనం అల్యూమినియం షట్టరింగ్‌తో కూడిన మోనోలిథిక్ కాంక్రీటును ఉపయోగించి నిర్మించారు.

# నిషేధిత జాబితాలో మరిన్ని పార్టీలు

(మొదటి పేజీ తరువాయి)

సంఘం వెల్లడించింది. ఇటీ-వల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు- వేసే పక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు- ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ- చేయని రాజకీయ పార్టీలను గుర్తించి, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు- తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్‌లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో దశలో మరో 476 పార్టీలను గుర్తించినట్లు- వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఈసీ స్పష్టం చేసింది.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదికే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

తమ మేనిఫెస్టో లోనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యూడీషనల్ ఎంక్వైరీ వేస్తామని చెప్పామని.. అన్నట్లుగానే వేశామని గుర్తుచేశారు. సోమవారంమంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. జంతర్ మంతర్ వద్ద తమ నిరసన ధర్నాకు బీజేపీ ఎంపీలు ఎందుకు మద్దతు పలకలేదని ప్రశ్నించారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడితే జనం నమ్ముతారా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఎవరినీ పిలవాలన్నది సిట్ అధికారులే నిర్ణయిస్తారని వెల్లడించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నిర్ణయం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై తుది నిర్ణయం స్పీకర్‌దేనని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశం రాష్ట్రపతి, కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు బీసీ బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్షకు బీజేపీ ఎందుకు మద్దతు తెలపలేదు..? ఆ పార్టీ ఎంపీలు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. అలాంటిది ఈరోజు బీసీల గురించి ప్రతిపక్షాలు మాట్లాడితే నమ్ముతారా అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు పోతామని స్పష్టం చేశారు.

# సిఎం రేవంత్‌తో పిసిసి చీఫ్ బేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై ఆ సమావేశంలోనే నిర్ణయం తీసుకోనున్నారు. బోర్డు, కార్పొరేషన్ డైరెక్టర్ల పోస్టుల నియామకాలు త్వరగా చేపట్టాలని నిర్ణయించి నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. జనహిత పాదయాత్రలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కారాలపై నేతలు చర్చించినట్లు- సమాచారం.

# కాగ్ త్రైమాసిక నివేదిక

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. రాష్ట్ర ఆదాయం తగ్గుతుంటే.. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. రూ. 2,738 కోట్ల మిగులు ఉంటుందని బడ్జెట్‌లో చూపారు. మొదటి త్రైమాసికానికే రూ. 10,583 కోట్ల రెవెన్యూ లోటు ఉంది. మూడు నెలల్లోనే రూ. 20,266 కోట్లు- అప్పుగా తీసుకున్నారు. ఒక్క రోడ్డు వేయలేదు.. ఒక్క కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఆర్థిక రంగాన్ని ఎలా గాడిన పెడుతారో కాంగ్రెస్ ఆర్థిక నిపుణులు చెప్పగలరా..? అని కేటీఆర్ నిలదీశారు.

# లోక్‌సభలో నాలుగు కీలక బిల్లులు ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ ఆమోదం పొందితే పాత చట్టం స్థానంలో కొత్త చట్టం అమలులోకి వస్తుంది. ఆదాయపు పన్ను చట్టం అంశాలను పరిశీలించేందుకు బిజెపి సీనియర్ ఎంపి బైజ్యనాథ్ పాండా సారథ్యంలో ఏర్పాటు అయిన సెలెక్ట్ కమిటీ సిఫార్సులను ఈ బిల్లులో పొందుపర్చారు. ఇక పన్నుల విధింపు సంబంధిత బిల్లు పన్నుల వ్యవస్థీకృత పద్ధతులలో మార్పునకు ఉద్దేశించింది. ఈ క్రమంలో ఈ ఏడాది తీసుకువచ్చిన ఫైనాన్స్ యాక్ట్‌ను కూడా సవరించడం జరుగుతుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఐటి బిల్లు 2025లో పలు మార్పులు చేర్పులను సెలెక్ట్ కమిటీ సిఫార్సు చేసింది. ఇవి కూడా ఇప్పటి తాజా బిల్లులో చేరాయి. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సర్‌పై ప్రతిపక్షాలు సభలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం చేయడంతో సభా కార్యక్రమాల దశలో గందరగోళం ఏర్పడిన దశలోనే ఈ రెండు బిల్లులు ఆమోదం పొందినట్లు సభాధ్యక్ష స్థానం నుంచి ప్రకటన వెలువడింది. ప్రతిపక్షాల ప్రాతినిధ్యం అంతకు ముందటి చర్చ ప్రక్రియ లేకుండానే ఈ బిల్లు ఆమోదం పొందింది.క్రీడా విధానానికి సంబంధించిన అత్యంత కీలకమైన నేషనల్ స్పోర్ట్ గవర్నెన్స్ బిల్లును , నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లును సోమవారం లోక్‌సభ ఆమోదించింది. సర్‌పై ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నడుమనే ఈ బిల్లులు సభా సమ్మతి దక్కించుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో క్రీడా విధాన సంస్కరణల దిశలో తీసుకువచ్చిన బిల్లు ఇదే అని క్రీడల మంత్రి మనుసుఖ్ మాండవీయ తెలిపారు. క్రీడా రంగంలో ఏకైక సంస్కరణల అడుగు అని స్పందించారు. ఈ రెండు క్రీడా బిల్లులతో జవాబుదారి , సరైన న్యాయం, సుపరిపాలనకు వీలేర్పడుతుంది. క్రీడా సమాఖ్యలు సముచితంగా వ్యవహరించేందుకు వీలేర్పడుతుందని మంత్రి తెలిపారు. బిల్లులు సభలో ప్రవేశపెట్టిన సమయంలో సభలో ప్రతిపక్ష నాయకులు ఎవరూ లేరు. దేశ క్రీడా యవనికలో గణనీయ పరిణామానికి దారితీసే ఈ బిల్లుల దశలో ప్రతిపక్షాలు సభలో లేకపోవడం దురదృష్టకరం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ-, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝార్ఖండ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో వచ్చే మూడు నుంచి ఏడు రోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అనవసర యాత్రలు చేయొద్దని ఐఎండీ అధికారులు సూచిస్తున్నారు. ఢిల్లీ-ప్రాంతంలో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని ఐఎండి చెబుతోంది. ఇక్కడ ఎల్లో అలర్ట్ జారీ అయింది. గరిష్ట ఉష్ణోగ్రత 34-36శాతం. ఈ మధ్య, కనిష్ట ఉష్ణోగ్రత 26-28శాతం ఈ మధ్య ఉంటుందట. ఆగస్టు 13, 14 తేదీల్లో వర్షం కారణంగా చల్లగా అనిపిస్తుంది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, లక్నో, గోరఖ్‌పూర్, వారణాసి, మీరట్ వంటి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇక్కడ రోజువారి ఉష్ణోగ్రత 32-35శాతం. రాత్రి 24-27శాతం మధ్య ఉంటుంది. బీహార్‌లోని దక్షిణ జిల్లాలు గయా, పట్నా, నవాడా, భాగల్పూర్‌లలో ఆగస్టు 12 నుంచి 14 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక జారీ అయింది. నవాడాలో గంగా నది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని దాటు-తోంది. ఉత్తర బీహార్‌లో మోస్తరు వర్షాలతో పాటు-40-50 కి.మీ వేగంతో గాలులు, పిడుగులు పడే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేశారు. కాబట్టి, ఈ ప్రాంతాల్లో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 12న రెడ్ అలర్ట్ జారీ అయింది. ఉత్తర కాశీ, రుద్ర ప్రయాగ్, చమోలీ, బాగేశ్వర్, పిథోరాగఢ్, ఉధమ్ సింగ్ నగర్ జిల్లాల్లో 13 సెం.మీ. కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందట. ఆగస్టు 13, 14 తేదీలకు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుంది. డెహ్రాడూన్, బాగేశ్వర్‌లలో భారీ వర్షాల కారణంగా పాఠశాలలు మూసివేశారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఈ ప్రాంతంలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్, సోలన్, షిమ్లా, సిర్మౌర్, మండీ, చంబా, కాంగ్రా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఆగస్టు 12న భారీ వర్షాలు, ఆ తర్వాత 13, 14 తేదీల్లో మోస్తరు వర్షాలతో పాటు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా. మన తెలంగాణలో కూడా 17 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. 13 నుంచి 17 వరకు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కాబట్టి, లోతట్టు- ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# సివిల్స్ ప్రిపేర్ అవుతున్న వారికి అండ

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే రాష్ట్రానికి ఉపయోగపడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. గతేడాది అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారని, 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలన్నారు. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుందని పేర్కొన్నారు. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టుకోవాలని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్-2024 విజేతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. మానవ వనరులకు మంచి తర్ఫీదు ఇస్తే రాష్ట్రానికి ఉపయోగ పడతారని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. సివిల్స్‌కి ప్రిపేర్ అవుతున్న వాళ్లకు ఎంతో కొంత సాయం అందించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం. మొత్తం సాయం కాకపోయినా.. కొంత మీకు అండగా ఉండాలని అభయ హస్తం ఇస్తున్నాం. మెయిన్స్‌కు వెళ్తున్న వారికి లక్ష సాయం చేస్తున్నాం, కొంత కొచింగ్‌కి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ ఆలోచన. లాస్ట్ ఇయర్ అభయ హస్తం పొందిన వారిలో 10 మంది సెలెక్ట్ అయ్యారు. 178 మందిలో గత ఏడాది కంటే ఎక్కువ మంది సెలెక్ట్ అవ్వాలి. సివిల్ సర్వెంట్‌ల సమావేశాల్లో కొందరు ఐఏఎస్‌లను రోల్ మోడల్‌గా చెప్తారు. మాధవరావు, ఎస్ఆర్ శంకరన్ లాంటి వాళ్లను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాం. సమాజానికి నిబద్ధతతో చేసిన సేవ ప్రజల్లో నిలిచిపోతుంది. ఐఏఎస్ అంటే ఉద్యోగం కాదు.. సమాజానికి అందించే బాధ్యత. నిస్సహాయకులకు సేవ చేయడం లక్ష్యంగా పెట్టు-కోవాలి. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సక్సెస్ అవుతాయి. మాకు ఎంత చేయాలి అని ఉన్నా.. ఐఏఎస్‌లలో నిబద్ధత లేకుంటే లక్ష్యం చేరుకోలేం. శంకరన్ లాంటి వాళ్లు సంక్షేమ శాఖల్లో పని చేశారు. మిషన్ లాగ పని చేస్తే.. ప్రజలు కూడా మిషన్ లాగే మర్చిపోతారు. సవాళ్లను అధిగమించి లక్ష్యం సాధించండని డిప్యూటీ- సీఎం భట్టి సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి.. ఇవాళ సివిల్స్‌కి వెళ్లే వారి వరకు అందరికీ ప్రభుత్వం సహకారం అందిస్తున్నాం. 55 యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణ కి ఇప్పటికే టెండర్లు పిలిచాము. రైతు కొడుకు రైతే అవుతున్నాడు. మేము ఐదేళ్లు.. పదేళ్లు పదవుల్లో ఉంటాం. సివిల్స్ సాధించి మీరు ప్రజల సేవలో ఉండండి. కాన్ఫిడెన్స్‌తో సివిల్స్ ప్రిపేర్ అవ్వాలి. ఢిల్లీలో నా క్వార్టర్స్‌ను చదువుకునే వారికే ఇచ్చా. నా క్వార్టర్స్‌లో ఉండి చదువుకున్న ఇద్దరు ఇప్పుడు నా జిల్లాలోనే సర్వీసులో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.

# సమస్యల పరిష్కారంలో పట్టువిడుపులు ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వేతనాలు పెంచా లని గత కొద్ది రోజులుగా సమ్మె చేస్తున్న విష యం తెలిసిందే. ఈ క్రమంలో ఫిల్మ్ ఫెడరేషన్ షూటింగ్‌లను నిలివేస్తున్నట్లు- నిర్ణయం తీసుకుంది. ఈ విషయంపై సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. పని చేస్తూనే తమ డిమాండ్లను నెరవేర్చుకోవాలి కానీ, షూటింగ్‌లను నిలిపివేయడం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం ఫిల్మ్ ఫెడరేషన్ ప్రతినిధులు, నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజుతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో నిర్మాతలు సుప్రియ, జెమిని కిరణ్, దామోదర్ ప్రసాద్ ఉన్నారు. పరిశ్రమలో నెలకొన్న తాజా పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం తన మీద కోపం ఎస్ఎల్‌బిసి మీద చూపిస్తుందని ఆరోపించారు. ఇది కూలిపోవాలని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో క్షుద్ర పూజలు చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. 43 కిలోమీటర్లు ఉన్న ఈ టన్నెల్ ఓ అద్భుతమని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం అసలు అద్భుతమే కాదని విమర్శించారు. కాళేశ్వరం నివేదిక రావడంతో.. బీఆర్ఎస్ నాయకులు నోళ్లు మెదపడం లేదని పేర్కొన్నారు. నివేదికతో బీఆర్ఎస్ బాగోతం బట్టబయలైందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా నాశనం చేసిందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌పై నమ్మకంతోనే ప్రజలు ఎన్నికల్లో గెలిపించారని స్పష్టం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మంత్రి వివరించారు.

# ఫామ్‌హౌజ్‌లో కెటిఆర్,హరీష్‌లతో కెసిఆర్ మంతనాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు- సమాచారం. రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు- విచారించిన ఈ కమిషన్.. ఇటీ-వల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు- కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు- చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దీంతో ఈ అంశంపై సుప్రీం కోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు- పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు- ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# సిఎం రేవంత్ రెడ్డికి ఊరట

## ఎన్నికల కేసును కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** సిఎంపై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. 2019 అక్టోబర్‌లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పీఎస్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ కె.లక్ష్మణ్ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలావుంటే రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసు దాఖలు చేసిన పిటిషనర్ పెద్దిరాజుకు సుప్రీంకోర్టు అక్షింతలు వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఆదేశించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కు బదిలీ చేయాలని సుప్రీంకోర్టులో పెద్దిరాజు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. అందులో హైకోర్టు న్యాయ మూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పిటిషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజుపై సీజేఐ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్యకు క్షమాపణలు చెప్పాలని తెలిపింది. క్షమాపణ చెపుతూ దాఖలు చేసే అఫిడవిట్‌పై నిర్ణయాన్ని జస్టిస్ మౌసమి భట్టాచార్యకు వదిలేసింది. వారం రోజు ల్లో అఫిడవిట్ దాఖలు చేయాలని పెద్దిరాజుకు ఆదేశాలు ఇచ్చింది. తదుపరి విచారణను సుప్రీంనాలుగు వారాలకు వాయిదా వేసింది.

# రాజులేని సామ్రాజ్యాలు గ్రామపంచాయతీలు!



- పెంట కుప్పల్లా పల్లెలు
- ప్రత్యేక పాలన కానరాదు!





**మొగుళ్ళపల్లి, ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామ పంచాయతీల పాలక వర్గాల పదవీకాలం ముగిసి పోయి రెండేళ్లు అవుతున్నాయి. అయినా ఎన్నికల నిర్వహణను తాత్సరం చేస్తూ ప్రత్యేక పాలనకు ఆదేశించారు. అయినా నిధుల్లే మి గ్రామ పంచాయతీల పాలిట శాపంగా పరిణమి ంచింది. స్థానికంగా ఉండే కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పల్లె సీమల చాయలకు వెళ్లకుండా విధులు కొనసాగిస్తున్నారు. దానికి ప్రత్యేక ఉదాహరణగా మొగుళ్లపల్లి మండలంలోని మొట్లపల్లి గ్రామ పంచాయతీని తీసుకోవచ్చు. గ్రామంలోని వీధుల్లో వీధి దీపాలు సరిగ్గా లేక ప్రజలు, వృద్ధులు, వికలాంగులు రోడ్డు మీద నడవాలంటే చీకటిలో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మోట్లపల్లి గ్రామంలో హై స్కూల్ దగ్గరలో ఉన్న ముస్లిం వాడలో కరెంటు పోల్ స్తంభానికి ఒక వీధిలైట్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు చెత్తా,చెదారం పేరుకుపోయి కంపు కొడుతున్న గ్రామ కార్యదర్శి పట్టించుకోవడంలేదని, సమస్య తీవ్రతను వివరించినప్పటికీ ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ వ్యవహరిస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ. అసలే వర్షాకాలం ఇది వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు వివరించిన ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం గ్రామస్తుల్లో ఆగ్రహాన్ని కలిగించే పరిస్థితులు ఏర్పడేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మొగుళ్లపల్లి ఎంపీడీవోను పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి ఫోన్లో వివరణ అడగగా సాధ్యమైనంత త్వరలో చర్యలు తీసుకుంటామని పారిశుద్ధ్య పనులు జరిపిస్తానని తెలిపారు.

# 2 నుండి 19 సంవత్సరాల లోపు బాల బాలికలు తప్పనిసరిగా నులి పురుగుల మందులు వేసుకోవాలి

- మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు



**పరకాల, జులై 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పరకాల మండలం మరియు నడికూడా మండలం వైద్యాధికారి డాక్టర్ దివ్య ఆధ్వర్యంలో పరకాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు ట్యాబ్లెట్లు పంపిణీ కార్యక్రమానికి యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు పంపిణి చేశారు. వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆగస్ట్11 వ తేదీన జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం జరుపుతుందని తప్పనిసరిగా పిల్లలు ఒక ఆల్బండాజోలు మాత్ర వేసుకోవాలని ఈ రోజు ఎవరైనా హాజరు కాకుంటే మాప్ అప్ డే రోజు 18.08.25 తప్పని సరిగా వేసుకోవాలని అన్నారు..ఈ కార్యక్రమం లో ఎం.ఎల్.హెచ్ పి డాక్టర్ మాధవి, వైద్యసిబ్బంది రాజకుమార్ ఆరోగ్య విస్తరణ అధికారిహెల్త్ సూపర్ వైసర్ , హెల్త్ అసిస్టెంట్ లు, ఏ.యన్.యం. లు, ఆశాలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించే వారినీ ప్రోత్సహిస్తాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ ఆగస్టు 11(పిసిడబ్ల్యు న్యూస్):** క్రీడల్లో రాణించే పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జె ఎన్ ఎస్ గ్రౌండ్లో నిర్వహించిన లాన్ టెన్నిస్ పోటీల్లో డబుల్స్ విభాగంలో విజేతలుగా నిలిచిన ఏ. ఆర్ ఏసీపీ నాగయ్య, రిజర్వ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ ను పోలీస్ కమిషనర్ సోమవారం సీపీ క్యాంపు కార్యాలయములో అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో బిజీగా వుండే పోలీసులకు క్రీడలు అట వీడుపుగా వుండటంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తుందని ముఖ్యంగా క్రీడల్లో రాణించే వారికి శాఖ పరమైన ప్రోత్సాహకాలతో పాటు నగదు రివార్డ్ లను అందజేయడం జరుగుతుందని సీపీ తెలిపారు.

# ప్రెసిడెన్షియల్స్ ఆర్డర్‌ను రద్దు చేయాలి

## క్యాథలిక్స్, ప్రొటె స్టంట్ సంఘాలు






**హనుమకొండ,ఆగస్టు 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** 1950 ఆగస్టు 10న జారీ చేసిన రాష్ట్రపతి (ఎస్ సి) ఆర్డర్ ను రద్దు చేయాలని క్యాథలిక్స్, ప్రొటె స్టంట్ సంఘాలు ఆధ్వర్యంలో నిరసన శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో డయాసిస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ డి విజయపాల్, ఎస్సీ, బీసీ కమిషన్ వరంగల్ డయాసిస్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, యెరూషలేము బాప్టిస్ట్ చర్చ్ బిషప్ ఐజాక్, బిషప్ జాన్ మార్కండేయ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందు నుండి క్రైస్తవ సంఘాలు, సంస్థలు మరియు సమాజాలు కుల, మత, పేద, ధనిక, మేధావి, నిరక్షరాస్యులనే భేదం లేకుండా అందరి మధ్య నిస్వార్థంగా వైద్య, విద్య, సామాజిక రంగాలలో ప్రభుత్వంతో సమానంగా అఖండ సేవలందిస్తున్నాయి. ఈనాటికీ బాధ్యతాయుత మైన క్రైస్తవ సమాజం నిస్వార్థ సేవలందిస్తూనే ఉంది అని అన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరం లు గడిచినా దళిత క్రైస్తవుల సామాజిక స్థితిగతులు మారలేదు. విద్య, ఆరోగ్య, ఆర్థిక, సాంఘికపరంగా అదే వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్నారు. మతం మార్పు వారి సాంఘిక స్థాయిని మార్చలేదని కాకా కలేల్కర్ కమిషన్ 1955,ఎలయపెరుమాల్ కమిషన్ 1969,మండల్ కమిషన్ 1980,మైనారిటీ కమిషన్ 1980, రంగనాథ్ మిశ్ర కమిషన్ 2007 కమిషన్లు ధృవీకరించాయని వారు స్పష్టంచేశారు.సామాజికంగా ఎన్నో సంవత్సరాలు అణచివేతకు, వివక్షకు గురియై అన్ని విధాలుగా వెనుకబడిపోయిన దళితులు ఏ మతం స్వీకరించినా, వారి స్థితిగతులు సామాజిక స్థాయి ఒకటే. కాని హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతం స్వీకరించిన దళితులకు రాజ్యాంగ సవరణ ద్వారా కొన్ని హక్కులు మరియు భద్రత కల్పించబడ్డాయి. కేవలం క్రైస్తవ్యాన్ని స్వీకరించిన కారణాన అదే స్థితిలో ఉన్న దళిత క్రైస్తవులు రిజర్వేషన్లు తదితర హక్కులను కోల్పోయారు. వారు తమ మతాన్ని బట్టి వివక్షకు గురి అయ్యారు.సిక్కు మతం స్వీకరించిన దళితుల కొరకు 1956లోనూ, బౌద్ధ మతం స్వీకరించిన దళితుల కొరకు 1990లోనూ (ప్రెసిడెన్సియల్ (ఎస్ సి.) ఆర్డర్ 1950 సవరించబడింది. అందువల్ల హిందూ, సిక్కు మరియు బౌద్ధ మతాలు స్వీకరించిన దళితులకున్న హక్కులు మరియు భద్రత దళిత క్రైస్తవుల క్రైస్తవులకు మరియు దళిత ముస్లింలకు అన్వయించుట కొరకు (ప్రెసిడెన్షియల్ (ఎస్ సి.)ఆర్డర్ 1950 సవరించాలని వారు అన్నారు.ప్రెసిడెన్షియల్ ఆర్డర్ను సవరించకపోవడం వల్ల దళిత క్రైస్తవులు, దళిత ముస్లింలు రిజర్వేషన్లను, స్కాలర్షిప్పులను మాత్రమే కాకుండా ఎస్.సి./ఎస్.టి. ఆక్ట్ వర్తించని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో ఉపాధి అవకాశాలతో పాటు దళితులకు భద్రత కరువైంది. అందుకే ప్రెసిడెన్షియల్స్ ఆర్డర్ ను సవరించి దళిత క్రైస్తవులను, దళిత ముస్లింలను ఎస్.సి. జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ సందర్భంగా అది సాధించే దిశగాదళిత క్రైస్తవులు, క్రైస్తవులు, మేధావులు , సమాజంలోని అన్ని వర్గాలవారు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలోడయాసిస్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ డి విజయపాల్, ఎస్సీ, బీసీ కమిషన్ వరంగల్ డయాసిస్ సెక్రటరీ ఫాదర్ మాచర్ల నవీన్, యెరూషలేము బాప్టిస్ట్ చర్చ్ బిషప్ ఐజాక్, బిషప్ జాన్ మార్కండేయ,వరంగల్ ఎస్సీ బీసీ కమిషన్ సభ్యులు బొక్కా దయాసాగర్, లాదెల్ల జాన్సన్, కలపాల ప్రవీణ్, కొట్టే అశోక్, మాజీ కార్పొరేటర్ లు ఫ్రాంక్లిన్ సుధాకర్, బోడ డిన్నా, పాస్టర్లు జోసెఫ్ ప్రభాకర్, అశోక్ పాల్, యు డేవిడ్, నల్లా డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**హన్మకొండ ఆగస్టు 11(పిసిడబ్ల్యు న్యూస్):** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి, హౌసింగ్ పిడి గణపతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి,వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి , ఉమారాణి లు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించడమైనది. ప్రజా వాణిలో మొత్తం దరఖాస్తులు 120 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఎక్కువ మొత్తంలో రెవెన్యూ 50, జి డబ్ల్యు యం సి 21, హౌసింగ్ కి 12 దరఖాస్తులు రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 37 దరఖాస్తులు వచ్చాయాని వాటిని సంబంధిత శాఖకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రజావాణిలో కొత్త ఒరవడి సంతరించుకుంది.దరఖాస్తు దారులకు ప్రజావాణి లో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజల సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డిపిఓ కల్పన డిసివో నీరజ, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్, కలెక్టరేట్ సూపరిండెంట్స్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి

- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండీ వి. పి. గౌతమ్
- మడిపల్లిలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, 31 వ డివిజన్ లో గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన గృహ నిర్మాణ శాఖ ఎండి





**హనుమకొండ ఆగస్టు 11(పిసిడబ్ల్యు న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం మడిపల్లిలో నిర్మాణంలో ఉన్న పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, అధికారులతో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించి వాటి పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కాబట్టి లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులన త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి బిల్లుల చెల్లింపునకు జరిగిన పనులకు పేమెంట్ చెల్లించే విధంగా ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత నిర్మాణ దశ ఫోటోలను అప్డేట్ చేయాలన్నారు. హనుమకొండ నగరంలోని 31వ డివిజన్ న్యూ శాయంపేటలో పలువురు లబ్ధిదారులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ఎండి వీపీ గౌతమ్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హాస్టల్‌లో మెరుగైన వసతులు ఉండాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**

**దేవన్నపేటలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల తనిఖీ**





**హనుమకొండ ఆగస్టు 11(పిసిడబ్ల్యు న్యూస్):** హాస్టల్‌లో మెరుగైన వసతులు ఉండాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట లోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలను జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లో విద్యార్థినుల సంఖ్యను, అక్కడ ఉన్న వసతులు, మధ్యాహ్నా, భోజనం మెనూ చార్ట్, కూరగాయలు, తదితర నిత్యావసరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. వాటి గురించిన వివరాలను ప్రిన్సిపల్ జ్యోత్స్న ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం భోజనం అందించాలని, నిబంధనల మేరకు మెనూ పాటించాలన్నారు.పాఠశాల మొత్తం పరిశుభ్రతను పాటించాలన్నారు. బాలికల హాస్టల్ కాబట్టి భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక హాస్టల్ ఉపాధ్యాయునిలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండన్నపల్లి శివాలయంలో దొంగతనం




**గంగాధర ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగారం మండలంలోని న్యాలకొండపల్లి H/o కొండన్నపల్లి గ్రామంలోని లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం మరియు శివాలయంలో నిన్న రాత్రి గుర్తు తెలియని దొంగలు రెండు గుళ్ల తాళాలు, హుండీలు పగులగొట్టి అందులోని సుమారు రూ.6,000 నగదును అపహరించారు. ఈ విషయం పై ఆలయ ఇన్‌చార్జి మేడిచెల్మల రాజు S/o లచ్చయ్య, వయసు 38 సంవత్సరాలు, R/o న్యాలకొండపల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగాధర పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ బి. వంశీ కృష్ణ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నటు తెలిపారు.

## టౌన్ ప్లానింగ్ అధికారిపై ప్రజావాణిలో ఫిర్యాదు

**- హుజూరాబాద్‌లో అక్రమ నిర్మాణాలు...**



**హుజురాబాద్,ఆగస్టు11(పీసీడబ్ల్యూ న్యూస్):** పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో విఫలమైన టౌన్ ప్లానింగ్ అధికారిపై ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కొలుగూరి సూర్యకిరణ్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేకి ఫిర్యాదు చేశారు.గత సంవత్సర కాలంగా హుజురాబాద్‌లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా, సెట్‌బ్యాక్‌లు పాటించకుండా అనేక నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ విషయమై పురపాలక సంఘం కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.సూర్యకిరణ్ ఫిర్యాదుకు స్పందించిన అదనపు కలెక్టర్, ఈ విషయంపై తప్పకుండా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు మున్సిపల్ అధికారులను విచారణకు ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకునేంత వరకు పోరాటం కొనసాగిస్తానని సూర్యకిరణ్ తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ అందజేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్




**చిట్యాల,ఆగస్టు 11(పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాలలోని కోసూరు పల్లి గ్రామానికి చెందిన ఎండి సాజిద్ వారం రోజుల క్రితం తన పోకో ఫోన్ని పోగొట్టుకొని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల ఎస్ఐ శ్రావణ కుమార్ గారి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ అట్టి మొబైల్ ని గుర్తించి ఎస్సై అట్టి మొబైల్ ఫోన్ని బాధితుడికి అందించడం జరిగింది

## గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**యాదాద్రి ఆగస్టు 11(పీసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన అంకం నరసింహ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి యాదవ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# చింతకుంట బాలికల గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ...






- విద్యార్థులతో భోజనం చేసిన మంత్రి.
- దొడ్డుబియ్యం సరఫరాపై మంత్రి అడ్లూరి ఆగ్రహం.
- డీ.ఎస్వోపై చర్యలకు సివిల్ సప్లై కమిషనర్‌కు ఆదేశాలు...

**కరీంనగర్,ఆగస్టు11(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చింతకుంటలోని బాలికల గవర్నమెంట్ గురుకుల పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అకస్మికంగా సందర్శించి పలు సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తనిఖీ సందర్భంగా బాలికలతో కలిసి భోజనం చేసిన మంత్రి 15 రోజులుగా నాణ్యతలేని దొడ్డుబియ్యంతో వంట చేస్తున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ నుంచి ఫిర్యాదు అందుకున్నారు.ఈ విషయాన్ని తక్షణమే సీరియస్‌గా తీసుకున్న మంత్రి, కరీంనగర్ డీ.ఎస్.ఓ.తో ఫోన్‌లో మాట్లాడి తక్కువ నాణ్యత గల బియ్యాన్ని వెంటనే మార్చాలని ఆదేశించారు.అనంతరం సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్‌తో ఫోన్‌లో మాట్లాడి,బాధ్యతా రహితంగా వ్యవహరించిన డీ.ఎస్.ఓపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించాలిని స్పష్టం చేశారు.ఆశ్రమ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, పలు అభివృద్ధి పనులకు సూచనలు ఇచ్చారు. మెస్ పరిసరాల అభివృద్ధి,అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకం,అదనపు వాటర్ ప్లాంట్ నిర్మాణం,వారం రోజుల్లో స్టీల్ వంట పాత్రల ఏర్పాటు,స్కూల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం (ఆక్రమణ నివారణ కోసం),క్యాంపస్‌లో ఎలక్ట్రిసియన్ నియామకం అదేవిధంగా, విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం బాస్కెట్ బాల్ కోర్టు మరియు మైదానం అభివృద్ధికి కూడా మంత్రి హామీ ఇచ్చారు. తల్లిదండ్రుల తో మాట్లాడిన మంత్రి గారు వారం లోపల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎస్సి విద్యార్థుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తే లేదని,మా సీఎం గారిది స్పష్టమైన దృష్టి,సంకల్పమని ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు.

## అక్రమ మట్టి రవాణాపై రెవెన్యూ అధికారుల ఉక్కుపాదం...



**హుజురాబాద్,ఆగస్టు11(పీసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం చుట్టుపక్కల ప్రాంతాల్లో, ముఖ్యంగా సిర్సపెల్లి గుట్టల నుండి జరుగుతున్న అక్రమ మట్టి రవాణాపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఆదివారం సెలవు రోజైనప్పటికీ అప్రమత్తమైన అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సిర్సపల్లి గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు జేసీబీలను అధికారులు సీజ్ చేశారు.గత కొద్ది రోజులుగా రాత్రి వేళల్లో లారీలు, టిప్పర్ల ద్వారా అక్రమంగా మట్టి రవాణా జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినా వందకు డయల్ చేయమని చెప్పడం, పోలీసులకు ఫిర్యాదు చేస్తే అది రెవెన్యూ అధికారుల పని అని చెప్పిన సందర్భాలు కూడా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. అయితే తాజాగా, సమాచారం అందుకున్న ఎమ్మార్వో కనకయ్య అక్రమ మట్టి రవాణాపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించారు.అధికారుల నిఘా ఫలితంగా రెండు జేసీబీలను సీజ్ చేయడంతో అక్రమ దందాకు తాత్కాలికంగా అడ్డుకట్ట పడింది. అక్రమ మట్టి రవాణాకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో కనకయ్య హెచ్చరించారు. ప్రభుత్వ భూముల నుండి అక్రమంగా మట్టి తరలిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ చర్యతో అక్రమ రవాణాదారుల్లో భయం నెలకొంది.

## అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలి...

- బాలయ్యపల్లిలో పంచాయతీ కోసం స్థల పరిశీలన
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.



**తిమ్మాపూర్,ఆగస్టు11(పీసీడబ్ల్యూ న్యూస్):** అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లిలో నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఆయన పరిశీలించారు. అలాగే గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. చేపట్టిన పలు పనుల ప్రగతిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజలు భాగస్వాములైనప్పుడే శీఘ్రగతిని ప్రగతి సాధించవచ్చన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, పోలు రాము, రమేశ్, గ్రామశాఖ అధ్యక్షులు గోదారి చిట్టిబాబు, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, రొడ్డ సాగర్ తోపాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్...



**రామడుగు,ఆగస్టు11(పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీ లు అమలు చేయాలని పోచమ్మ చౌరస్తా నుంచి బిజెపి కార్యకర్తలు భారీ ర్యాలీ తో ఎంపీడీవో కార్యాలయం చేరుకోవడంతో పోలీసులు అడ్డగించారు దీనితో పోలీసులకు బిజెపి నాయకుల మధ్య తోపులాట జరిగింది ఎంపీడీవో అందుబాటులో లేకపోయేసరికి ఎంపీడీవో వచ్చేదాకా భీష్మించుకొని కూర్చున్నారు గంట సమయం తర్వాత ఎంపీడీవో రావడంతో వినతి పత్రం అందజేశారు అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అర్హులైన మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ 2500/- నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలిరైతులకు అన్నీ రకాల వడ్లకి రూ 500/- బోనస్ వెంటనే అందించాలి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో మొదటి విడత సాయం అందించాలని రెండు లక్షల ఉద్యోగాల ప్రకటన విడుదల చేయాలి వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయాలివృద్ధాప్య రూ 4000/- మరియు వికలాంగులకు రూ 6000/- పెన్షన్ అమలు చేయాలని లేనియెడలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి పూరిల శ్రీకాంత్ గౌడ్ దళిత మూర్తి అధ్యక్షులు సంటి జితేందర్ యువమోర్చా మండల అధ్యక్షులు దురిశెట్టి రమేష్ బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్ వేముల కుమార్ బీజేవైఎం జనరల్ సెక్రెటరీ దయాల రాజు కుమార్ ఎడవెల్లి లక్ష్మణ్ అక్షయ్ కార్పోక అంజి బాబు భాస్కర్ రవి శ్రీధర్ ఎల్లయ్య ప్రభాకర్ కరుణాకర్ మహేష్ మల్లేశం అభిషేక్ రెడ్డి పార్టీ నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ఎక్సైజ్ సీఐపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం...




**హుజురాబాద్/జమ్మికుంట,ఆగస్టు11(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట ఎక్సైజ్ సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా), పీడీఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ మాట్లాడుతూ, జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల్లోని వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు మద్యం అక్రమంగా సరఫరా అవుతోందని ఆరోపించారు. ఈ విషయంపై అనేకసార్లు ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు.గ్రామాల్లోని బిర్యానీ సెంటర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, కిరాణా షాపుల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నాయని, దీని వల్ల మద్యం ఏరులై పారుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాపుల లైసెన్స్‌లను రద్దు చేయాలని, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత ఎక్సైజ్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అంగిడి కుమార్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధీరజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూబా ప్రజలకు అండగా నిలబడుదాం

- అమెరికా సామ్రాజ్యవాదం పై పోరాడాలి.
- సిఐటియు నేత కే రాజయ్య పిలుపు.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం లో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో తోషిబా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి క్యూబా సంఘీభావం నిధి నీ సిఐటియు నేత కే రాజయ్య ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూబా ప్రజలకు ప్రజలంతా అండగా నిలబడాలని ఆయన కోరారు క్యూబా ప్రజలను అమెరికా సామ్రాజబాదం నాన్న ఇబ్బందులు పెడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అనేక షరతులు విధిస్తున్నదని అన్నారు అమెరికా గత 40 సంవత్సరాల నుంచి క్యూబా దేశాన్ని వేధింపులకు గురి చేస్తుందని అన్నారు కూడా క్యూబా ప్రజలు అమెరికాకు లొంగలేదని ఆయన అన్నారు అమెరికన్ సామ్రాజ్యాలను వ్యతిరేకంగా ప్రపంచంలోనే పోరాటంలో అగ్రగం ఉన్న దేశం క్యూబా అని అన్నారు అమెరికా అనేక ఆంక్షలు విధించిందని అన్నారు దిగుమతులు రానీయడం లేదని కనీసం మందులు హారపు వస్తువులు చిన్నపిల్లల కావాల్సిన వస్తువులు కూడా సైతం రాకుండా అడ్డుకుంటుందని ఆయన అన్నారు ప్రజలు ఎర్రజెండా కింద గత అనేక సంవత్సరాల నుంచి నిలబడుతున్నారని అన్నారు అమెరికాకు ఎట్టి పరిస లుంగేది లేదని ఎర్రజెండాన్నే వారిని మన దేశం ముందుకు తీస్తా తీసుకపోతామని కృప ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు ఎలాగైనా కమ్యూనిస్టులను అధికారం నుంచి కూల్చాలని అనేక కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు సిఐటియు అఖిల భారత కమిటీ పిలుపుమేరకు సంఘీభావం నిధిని అన్ని చోట్ల విస్తృతంగా వసూలు చేస్తున్నామని ఆయన తెలిపారు అమెరికన్ సామ్రాజ్యవాదం కి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా పోరాటా రావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు అమెరికా ఏనాడు కూడా ఇతర దేశాలకు సాయపడట్లేదని పెత్తనం చెల్లాయిస్తుందని బెదిరిస్తుందని ఆయన అన్నారు ప్రత్యేకంగా కమ్యూనిస్టు దేశాలను కూల్చడానికి సిద్ధపడుతుందని ఆయన అన్నారు కమ్యూనిస్టులను అధికారం నుంచి కూల్చడానికి అనేక కుట్రలు కుతంత్రాలు మొదటి నుంచి అమెరికా సామ్రాజ్యవాదం చేస్తుందని అన్నారు అమెరికన్ నమ్ముకున్న వారు ఎవరైనా సరే గంగలో కలవాల్సిందని ఆయన అన్నారు అమెరికాకు వ్యతిరేకంగా పోరాడితేనే నిలబడుతూనే ప్రపంచ శాంతి వస్తుందని ఆయన అన్నారు ప్రపంచంలో అనేక దేశాల మధ్య యుద్ధాలు పెడుతున్నది అమెరికన్ అని ఆయన గుర్తు చేశారు అమెరికాకు ప్రపంచ శాంతి అవసరం లేదని ఆయన అన్నారు అందుకే ప్రపంచ ప్రజలందరూ అమెరికా సామ్రాజవాదం పై తిరగబడాలని ఆయన కోరారు. పన్నులపై దేశ ప్రధానమంత్రి నోరు విప్పాలని ,దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, అమెరికాకు ఘాటుగా సమాధానం ఇవ్వాలని ఆయన అన్నారు. అమెరికా ట్యాక్స్ లపై ప్రధానమంత్రి మాట్లాడాలని ఆయన అన్నారు, పన్నులను తీవ్రంగా వ్యతిరేకించాలని అన్నారు, దేశ స్వాతంత్రాన్ని, దేశాన్ని అమెరికన్ కు తాకట్టు పెట్టొద్దని అన్నారు, క్యూబా లోకి దిగుమతి రాకుండా ఆంక్షలు విధిస్తుందని అన్నారు, ప్రపంచంలో అన్ని దేశాలు క్యూబాకు అండగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ అనంతరావు, నాయకులు శ్రీధర్,ప్రకాష్ ,బంగార్రాజు, కృష్ణయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే మాణిక్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు అల్బెండజోల్ మాత్రలను అందించే కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు నులి పురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ ఈకార్యక్రమాన్ని ప్రతి ఏటా జరుపుకుంటామని తెలిపారు. ఈ వ్యాధి వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వలన,వండిన, కలుషితమైన ఆహారం,స్వీట్స్, ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వంటి వివిధ కారణాలవల్ల పిల్లల్లో వార్మ్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుందని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా ఈ నులి పురుగుల నివారణ కొరకై ఈ మాత్రలను పిల్లలు తప్పకుండా వేసుకోవాలని సూచించారు. నులి పురుగుల నివారణకు టాబ్లెట్లను పిల్లలకు అందించారు. ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,గణేష్, దీపక్,చంద్రయ్య, సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్ గాయత్రి దేవి, వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సారు మాకు న్యాయం చేయండి .....!

- జిన్నారం జంగంపేట రైతుల ఆవేదన.
- తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన రైతులు, నాయకులు.
- 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతానని తహసిల్దార్ హామీ.
- సంఘీభావం తెలిపిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి కోలన్ బాల్రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలంలోని జిన్నారం,జంగంపేట గ్రామ రైతులు తమ భూములపై న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ జిన్నారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జంగంపేట, జిన్నారం గ్రామాల్లోని అసైన్ భూములను జిహెచ్ఎంసి, టీజీఐఐసీకి అప్పగించిన తర్వాత, సంబంధిత అధికారులు రైతులకు కేవలం 600 గజాల సర్టిఫికెట్ ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపకుండా, భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని వారు కోరారు. ధర్నా సమయంలో రైతులు తమ సమస్యలను వివరంగా వివరించి వినతిపత్రాన్ని తహసిల్దార్‌కి అందజేశారు. దీనిపై తహసిల్దార్ జిహెచ్ఎంసికి సంబంధించిన భూమి సమస్యను 15 రోజుల లోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, రైతుల పక్షాన మాట్లాడుతూ.. ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, కదీర్, కృష్ణ గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భ్రమేందర్ గౌడ్, రైతులు మల్లేష్, వెంకటేష్, విఠల్,యాదయ్య, నర్సిములు, శ్రీనివాస్, రాంచంధర్,దుర్గయ్య, మహేష్, వెంకట్ రెడ్డి, ఈశ్వరయ్య, పోచయ్య, శ్రీనివాస్, దుర్గయ్యా, రమేష్, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 24వ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన కమర్తపు మురళి



**ఖమ్మం, ఆగస్టు 11 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఇటీవలే ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పొందిన లబ్ధిదారుల్లో గుడురి రాధా , గుడురి ఉమా ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన కార్పొరేటర్,తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీకమర్తపుమురళి గారు మరియు వార్డ్ ఆఫీసర్ మంజు రాజు , గంగిశేట్టి శ్రీనివాస్, షేక్ గౌస్ , రేఖ లక్ష్మణ్, సురపానేని సురేష్, వరద వెంకన్న, పొలురి నాగార్జున,డివిజన్ మహిళా అధ్యక్షురాలు రేఖ భార్గవి మరియు యలమద్ది లక్ష్మి , పొనుగొటి స్వప్న, జోయ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# పలు శుభకార్యాలయాల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొన్నింటి

- నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు.








**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మహీంద్రా, మహీంద్రా పరిశ్రమలోని అధికారిక కార్మిక సంఘం సలహాదారుడు రాజీ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు. ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,గణేష్,దీపక్, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు. **జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు.** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం సజ్జరావుపేట తండా బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ వినోద్ పవార్ జన్మదిన సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు. ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి మండలం అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,ఝరసంఘం మండలం అధ్యక్షులు వెంకటేశం,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,నాయకులు సంజీవ్ పవార్, దేవిదాస్ జాదవ్,రఘునాథ్ రాథోడ్,లక్ష్మ రెడ్డి, మారుతీ,సంతోష్ జాదవ్,సునీల్,సంతోష్, పాల్గొన్నారు.

# పలు దైవ దర్శనాలలో భాగంగ దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే గూడెం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం మంత్రికుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం,గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. **గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్.** శ్రావణ మాసం పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పై స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు,ఆలయ మాజీ ధర్మకర్తలు, ఈఓ లావణ్యతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి,రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు,సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, నరసింహ రెడ్డి,వెంకన్న,రాజు,హరిప్రసాద్ రెడ్డి,నాగరాజు,శ్రీనివాస్,గ్రామ పుర ప్రముఖులు,ఆలయ ధర్మకర్తలు, తదితరులు పాల్గొన్నారు. **బోనాల పండుగలో పాల్గొన ఎమ్మెల్యే జిఎంఆర్.** గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణమాసం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ ఐదు గుళ్ళ పోచమ్మ తల్లి అమ్మ వారి బోనాల పండుగలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. అనంతరం ఆయా కాలనీలలో నిర్వహించిన ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ మాస బోనాల ఉత్సవాలు

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రావణ మాసం బోనాల సందర్భంగా, పటాన్‌చెరు పట్టణంలోని చైతన్య నగర్ కాలనీలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి పలారం బండి ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని బండ్లగూడ మార్బ్ నగంలో బోనాలు ఉత్సవాలలో పాల్గొని, అలాగే పటాన్‌చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం పట్టణంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, అనంతరం నిర్వహించిన పలారం బండి మరియు తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్.



# రైతులకు అందించే సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

**● నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్**



**కురవి, ఆగస్టు11(పి.సి.డబ్ల్యూ న్యూస్):**సాగులో యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు.కురవి రైతు వేదికలో జరిగిన విలేకరుల సమావేశంలో డివిజన్ వ్యవసాయ అధికారి విజయచందర్ తో కలిసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం సబ్సిడీతో యంత్ర పరికరాలను అందించకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు అండగా నిలవడానికి, సీజన్లో సాగు పనులు ముమ్మరంగా కొనసాగుతున్న క్రమంలో దుక్కులు దున్నడం, కలుపు తీయడం, పిచకారీ చేయడం, ఇలాంటి పనులు కూలీలు లేకుండా రైతు ఒక్కడే చేసుకోలేడు , మార్కెట్ లో ఎన్ని పరికరాలు వచ్చినా అవి రైతులకు అందుబాటు ధరలో లేక, రైతులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో కూలీల ఖర్చును, కొరతను అధిగమించడానికి తెలంగాణ ప్రభుత్వం రైతన్నకు చేయూతనివ్వడానికి రాయితీతోయంత్ర పరికరాలను ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మహిళా, సన్నా ,చిన్నకారు రైతులకు 50 శాతం సబ్సిడీతో , మిగతా రైతాంగానికి 40 శాతం సబ్సిడీతో రైతులకు అందిస్తున్నట్లు తెలియజేశారు. మరిపెడ డివిజన్ కు 57 కోట్ల రూపాయలతో 63 రోటవేటర్స్ ,178 తైవాన్ పవర్ స్ప్రేర్స్, పవర్ వీడర్స్ 3, చేతి పంపులు 10, కొరకు మండలాల వారిగా ఆసక్తి ఉండి, అర్హులైన రైతులు ఈనెల 16 వరకు ఆయా మండల వ్యవసాయ అధికారులకు, లేదా వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారుఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేశ్వరి, విజయేందర్, రవళి పాల్గొన్నారు

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్





**మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ భర్త జెడిఏ వీరు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. సోమవారం రోజున వారి స్వగ్రామం అయిన గూడూరు మండల రాములు తండాకు వెళ్లి నూనావత్ రాధని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్. అనంతరం వీరు నాయక్ చిత్రపటానికి పూలమాల చేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారితో పాటు మహబుబాబాద్ మాజీ సర్పంచ్ భూక్యా నెహ్రూ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్,కిషన్ నాయక్,భద్రు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్స్ గుగులోత్ నవీన్,అజ్మీరా తరుణ్,నాయకులు,తండా వాసులు తదితరులు ఉన్నారు.

# ఎస్సై సతీష్ సహకారంతో పెన్షన్ అందజేత

**● కురవి ఎస్సై గాండ్ర సతీష్‌కు కృతజ్ఞతలు తెలిపిన దేశ్ ముఖ్ టీం**



**కురవి, ఆగస్టు 11 (పి.సి.డబ్ల్యు న్యూస్):** మడలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు సమ్మక్క కు కురవి ఎస్సై సతీష్ సహకారంతో పింఛన్ ఇప్పించినట్లు యువ నాయకులు దేశ్ ముఖ్ సోమవారం తెలిపారు. వృద్ధురాలు గత ఏడాది క్రితం తప్పిపోయిన సంగతి తెలిసిందే. కురవి ఎస్సై గండ్రాతి సతీష్ స్పందించి ఉత్తర ప్రదేశ్ (యూపీ) లో ఉన్నదని ఆచూకీ తీసుకొని తిరిగి వృద్ధురాలిని సొంత గ్రామానికి చేర్చడం జరిగింది. అయితే ఆ గ్రామంలో అప్పటికే ఆమె 10 నెలలు పెన్షన్ తీసుకోకపోవడంతో తన పెన్షన్ ఆగిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామంలోని యువకులు కురవి ఎస్సై సతీష్ కి సమాచారం అందించారు. స్పందించిన అయన కురవి ఎంపీడీవో తో మాట్లాడి 3 నెలల్లో ఆమెకి పెన్షన్ వచ్చేలా చేయడం జరిగింది. దీంతో గ్రామ యువనాయకుడు దేశ్ ముఖ్ టీం వారు కురవి ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దూదిమెట్ల కార్తీక్, నూకల రమేష్, బుర్ర ఉదయ్, నర్సింగం ఉదయ్, రాకీ, పండు, సందీప్, వినయ్ తదితరులు ఉన్నారు.

# నులిపురుగుల మందులను పంపిణీ చేసిన 24వ డివిజన్ కార్పోరేటర్ కమర్తపు మురళి

**ఖమ్మం, ఆగస్టు 11 (పి సీ డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** 24వ డివిజన్ శాంతి నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల , ఏఎస్ఆర్ జూనియర్ కళాశాలలో నులిపురుగుల మందులను స్థానిక 24వ డివిజన్ కార్పోరేటర్ , తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి , హెచ్ఎం క్రిష్ణ కుమారి , కాలేజీ ప్రిన్సిపాల్ రూపన గోవిందా రావు , కళాశాల స్టాఫ్ , మరియు డివిజన్ నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , రేఖ లక్ష్మణ్ , వరద వెంకన్న , సురపానేని సురేష్ , పొలురి నాగార్జున , డివిజన్ మహిళా నాయకురాలు రేఖ భార్గవి , యలమద్ది లక్ష్మి , పొనుగొటి స్వప్న , జోయ తదితరులు పాల్గొన్నారు .




# ప్రత్యేక రివ్యూ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలో GHMC పారిశుధ్య పనుల నిర్వహణ నిమిత్తం ఏర్పాటు చేసిన ప్రత్యేక రివ్యూ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.రానున్న స్వాతంత్ర దినోత్సవ,శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జి హెచ్ ఎమ్ సి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లా 113వ డివిజన్ పటాన్చెరులో జి హెచ్ ఎమ్ సి పారిశుద్ధ్య పనుల నిర్వహణ,ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిమిత్తం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక రివ్యూ సమావేశంలో కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ పటాన్చెరు డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో పారిశుధ్య పనులు కచ్చితంగా నిర్వహించాలని,మరి ముఖ్యంగా ఆగస్టు 15న జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, 16వ తేదీన జరగబోయే శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల సందర్భంగా డివిజన్ పరిధిలోని ఆలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని రాంకీ బృందం వారికి, పారిశుధ్య కార్మికులను కార్పొరేటర్ ఆజ్ఞాపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎమ్ సి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఏ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ విజయ్,సానిటరీ సూపర్వైజర్ పవన్,ఆంజనేయులు,స్వామి, భాస్కర్ రెడ్డి,రాంకీ బృందం వారు ఎస్ ఎఫ్ ఏ యాదయ్య, ఎస్ ఎఫ్ ఏ కుమార్, ఎస్ ఎఫ్ ఏ హేమ, తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర పోలీస్ స్టేషన్ - కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నివేదిక





**గంగాధర ఆగస్టు 11(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో మధురానగర్, గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిసమయం:04 :30 గంటల నుండి 07:30 వరకు పెద్దల ఆదేశాల మేరకు, గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలోని మధురానగర్ ప్రాంతంలో సోమవారం విస్తృతంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ఆపరేషన్‌లో పాత నేరస్థులు అద్దె ఇళ్లలో నివసిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని 94 వాహనాలు స్వాధీనం చేయబడ్డాయి. **వీటిలో:**91 మోటార్ సైకిళ్లు1 ఆటో రిక్షాల 1 కార్లు .1 ట్రాక్టర్.స్థానిక ప్రజలకు సైబర్ నేరాలు మరియు వాటి నివారణ మార్గాలపై పోలీస్ అధికారులు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే, నేరం జరిగిన గంటలోపే 1930 నంబర్ కు ఫోన్ చేసి, దొంగిలించబడిన సొమ్మును ఫ్రీజ్ చేయించుకోవచ్చని తెలియజేశారు.మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా, అమ్మకం, వినియోగం చట్టపరంగా నేరమని స్పష్టం చేసి, వాటి వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. షీ టీమ్ సీఐ శ్రీలత సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాలపై విద్యార్థినులకు చైతన్యం కల్పించారు.**అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:**కరీంనగర్ రూరల్ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ వెంకటస్వామి , చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా డ్రగ్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. Say No to Drugs పోస్టర్‌ను ఏసీపీ ఆవిష్కరించారు. **హాజరైన అధికారులు:**కరీంనగర్ రూరల్ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ వెంకటస్వామి గారు, సీఐ ప్రదీప్‌కుమార్ చొప్పదండి, సీఐ శ్రీలత, సీఐ బి. కోటేశ్వరరావు, సీఐ బి. సధన్‌కుమార్, సీఐ కె. సంజీవ్, గంగాధర ఎస్ఐ బి. వంశీకృష్ణ, ఎస్ఐ జి. నరేంద్ర రెడ్డి, ఎస్ ఐ అంటి నార్కోటిక్ బ్యూరో వి.పుల్లయ్య, ఎస్ఐ కె. రాజు, ఎస్ఐ సాయికృష్ణ, ఎస్ఐ సయ్యద్ అన్వర్, ఎస్ఐ పి. లక్ష్మారెడ్డి, ఎస్ఐ టీ. నరేష్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మండల అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నిక, మండల కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ కార్యక్రమం



**గంగాధర ఆగస్టు 11(పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో గంగాధర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవంగా విశ్వనాథం నాగరాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకుని శుభాకాంక్షలు తెలిపినారు ఇట్టి కార్యక్రమానికి గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులు అందరు పాల్గొన్నారు. మండల ఆర్యవైశ్య కమ్యూనిటీ హాలుకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మండల అధ్యక్షుడు నలుమాచు హరి కిషన్, వైస్ ప్రెసిడెంట్ రేగురి కరుణాకర్,ప్రధాన కార్యదర్శి తంశెట్టి శ్రీనివాస్ మరియు గౌరవాధ్యక్షులు పడకంటి శ్రీనివాస్ సభ్యులు సామ అశోక్, జిల్లా హరికిషన్,చిలివేణి మనోహర్, చిలువేని సతీష్,బొడ్ల ప్రవీణ్,బొల్లం ఆంజనేయులు, గౌరిశెట్టి రమేష్, బొడ్ల మునీందర్, గుండా రమేష్, బోనగిరి రమేష్,పడకండి సంతోష్, బొడ్ల లక్ష్మీకాంతం, నార్ల రామ్, బొడ్ల మధుసూదన్ మంచాల శ్రీనివాస్ విశ్వనాథ మహేష్, గందె రవీందర్, రేణిగుంట లవ కుమార్, చిదుర మహేష్, తంశెట్టి పాపయ్య, నాగభూషణం,మండల వైశ్య భవన్ చైర్మన్ విశ్వనాథం రమేష్ మరియు వైశ్య సేవా దళ్ అధ్యక్షుడు దొంతుల వేణుగోపాల్.మండల సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేసినారు.



# పటాన్‌చెరులో ఘనంగా బోల్ భం కావడి యాత్ర.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్**





**పటాన్చేరు ఆర్సి ఆగస్టు 11,(పిసిడబ్ల్యు న్యూస్):** భం భం భోలే.. హర హర మహాదేవ!" శ్రావణ మాస ఆరంభాన్ని పురస్కరించుకుని, సంగారెడ్డి జిల్లా పటాన్చెరు జిహెచ్ఎంసి పరిధిలోని అల్విన్ కాలనీలోని ఒడిశా వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోల్ భం కావడి యాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహానికి నాంది పలికింది. ఈ యాత్ర కార్యక్రమంఇంద్రేశం గ్రామ శివాలయం నుండి ఘంటానాదాలు, డప్పుల ఘోష, శంఖధ్వనుల మధ్య భజనల మధుర స్వరాలతో ప్రారంభమైంది. గంగాజలంతో నింపిన కావడిని భుజాన మోసుకున్న భక్తులు పాదయాత్రగా అల్విన్ కాలనీ శివాలయం చేరుకున్నారు.మార్గమంతా "భం భం భోలే%ా% హర హర మహాదేవ! శంభో శంకర!" అంటూ శివుని నామస్మరణతో గగనం మార్మోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, బి ఆర్ యాస్, నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్,శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు స్వయంగా మహాప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్,మాట్లాడుతూ పటాన్‌చెరు అనేది మినీ ఇండియా,దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ ఐక్యతతో జీవిస్తున్నారు. ఒడిశా వాసులు భక్తితో నిర్వహించిన ఈ యాత్ర పవిత్రతకు ప్రతీక. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు నా సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది అన్నారు.అలాగే,ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఒడిశా సంఘ సభ్యులు, స్వయంసేవకులు, యువతకు ప్రిథ్వీరాజ్, అభినందనలు తెలియజేస్తూ, భక్తులకు శ్రావణ మాస శుభాకాంక్షలు తెలిపారు.



# 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటున్న మాజీ సర్పంచ్ బుర్ర నర్సయ్య గౌడ్

**ఇందిరమ్మ ఇల్లు ఎంపికల్లో అవకతవకులు జరుగుతున్న పట్టించుకోని అధికారులు.**

**గతంలో ఇంటిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చిన మాజీ సర్పంచ్ బుర్ర నర్సయ్య గౌడ్.**

**గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలతో నేలమట్టమైన ఇల్లు.**

**ప్రస్తుతం ఇల్లు లేక అల్లాడిపోతున్న తరుణంలో. ఏడుగురు .కూతుర్లే ఆర్థిక సహాయం చేసి రేకుల షెడ్డు నిర్మాణం.**

**కూతుర్లను అభినందిస్తున్న చిట్యాల ప్రజానీకం**





**చిట్యాల,ఆగస్టు 11(పీసిడబ్ల్యూ న్యూస్):** ప్రలోభాలకు.. గురిచేసినా..నమ్మిన సిద్ధాంతం కోసం..కష్టపడి పని చేస్తూ..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో ఆయన పాత్ర ఎనలేనిది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బుర్ర నర్సయ్య గౌడ్ చిన్న వయసులోనే కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేశాడు. కాంగ్రెస్ నేతలు 25 సంవత్సరాల నాటి బొచ్చు సమ్మయ్య నుంచి నేటి గండ్ర సత్యనారాయణ రావుల వరకు ఎమ్మెల్యేలుగా గెలవడంలో ఆయన క్రియాశీలక పాత్రను పోషించాడు. తన ఇంటిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చి..నిత్యం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందుబాటులో ఉండేవారు. కాగా గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా తన ఇల్లు మొత్తం కూలిపోయింది. ప్రస్తుతం బుర్ర నర్సయ్య గౌడ్ వృద్ధ దంపతులు కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలిపోయిన బుర్ర నర్సయ్య గౌడ్ కు ఇందిరమ్మ గృహం ఇప్పిస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట ఇచ్చారు. కానీ..ప్రస్తుతం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లిస్టులో తన పేరు లేకపోవడంతో ఆ వృద్ధ దంపతులు నిరాశకు గురయ్యారు. ఇల్లు కట్టుకునే ఆర్థిక స్థోమత వారి వద్ద లేకపోవడంతో..ఆయన ఏడుగురు కుమార్తెలు ఆర్థిక సహాయం చేసి..రేకుల షెడ్డు నిర్మించి..గృహ ప్రవేశం చేయించారు. దీంతో ఆ వృద్ధ దంపతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇల్లు లేని కన్న తల్లిదండ్రులకు గృహాన్ని నిర్మించిన కూతుర్లను ప్రజలు అభినందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం సేవచేసి..అలసిపోయిన కాంగ్రెస్ వృద్ధ నేత బుర్ర నర్సయ్య గౌడ్ ను అధికార కాంగ్రెస్ పార్టీ, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు.

# మదిలో మెదిలిన మాటలు కవితా పుస్తక ఆవిష్కరణ



**హన్మకొండ ఆగస్టు 11(పిసిడబ్ల్యు న్యూస్):** కవులు తమ రచనల ద్వారా సమాజంలో మంచి మార్పులు తీసుకువస్తారని, వారు రాసే చిన్న చిన్న పదాలలో నిగూఢ అర్థం దాగి ఉంటుందని మామునూరు పోలీస్ ట్రైనింగ్ కళాశాల ఏసిపి కూజా విజయకుమార్ అన్నారు. సోమవారం నక్కలగుట్ట ఒక వేడుకల మందిరంలో ప్రముఖ కవయిత్రి బాదం జయశ్రీ , వెంకటేశ్వర్ల షష్టి పూర్తి సందర్భముగా రచించిన 60 కవితల పుస్తకాన్ని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ 60 కవితలు ప్రతీ ఒక్కరినీ ఆలోచింప చేసే విధంగా ఉన్నాయని కొనియాడారు. ఈ పుస్తకాన్ని తన భర్త బాదం వెంకటేశ్వర్లుకు అంకితం చేయటం అభినందనీయమని సంతోషం వ్యక్తం చేసారు. డాక్టర్ సాగంటి మంజుల జయశ్రీ కవితల్ని ప్రశంసిస్తూ షష్ఠి పూర్తి చేసుకుంటున్న జంటకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌమ్య, రాకేష్, రెయాన్ష్, నిఖిల్ సామ్రాట్, సాహితి, రామ నరసింహస్వామి, శ్రీధర స్వామి, కుటుంబ సభ్యులు, బంధువులు, వేడుకకు వచ్చిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న చలో ఆలేరు

**● వృద్ధులకు వితంతువు వికలాంగుల చేనేత గీత బీడీ ఒంటరి మహిళలకు 2000 రూపాయలు నుండి 4000 పెంచాలని మరియు వికలాంగులకు 4000 రూపాయల నుండి 6000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక**

**యాదాద్రి ఆగస్టు 11(పిసిడబ్ల్యు న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తుర్కపల్లి మండల కేంద్రంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల ఒంటరి మహిళల సమావేశం నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కర్ణాకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ,హాజరై మాట్లాడుతూ ఆగస్టు 13న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆలేరు టౌన్ యందు ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా వైఎన్ఎస్ గార్డెన్ యందు వృద్ధులు వితంతులు వికలాంగులు చేనేత గీత బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కొరకై తరలి రావాలని పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, స్వప్న, కృష్ణ, ఆదిమూలం రామచంద్ర, ఆదిమూలం రామచంద్రం, బాల నరసయ్య, బండారి శాంతమ్మ, ఎడపల్లి బాలమ్మ, నాగపూర్ చంద్రకళ, చాడ సత్యమ్మ,సబిత, ఆకుల చంద్రమ్మ, ఆకుల నరసయ్య పాల్గొన్నారు.




# వీరి సేవలు ఎవరికి ఉపయోగం.

**● వృద్ధులకు, రైతు కూలీలకు, యువకులకు ● రైతు కూలీలకు బాగా ఉపయోగపడుతుంది అంటున్నారు గ్రామస్తులు. ● ఝాన్సీ రాజేందర్ రెడ్డికి వీరాభిమానిగా మారిన ఉమ్మ గాని పద్మ.**



**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 11(పీసీడబ్ల్యూ న్యూస్):** వీరిది ఉన్నతమైన కుటుంబం. ప్రజాసేవంటే మహా ఇష్టం అంటున్నారు ఉమ్మ గాని పద్మ గౌడ్. స్వగ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ఆప్యాయంగా పలకరించడం, ఆర్థిక సేవలు అందించడం, నిరుపేదలకు అండగా నిలవడం గత కొన్ని సంవత్సరాలుగా వారు చేస్తున్న సేవలు ఇవే. తన భర్త ఒక పోలీసు ఉద్యోగి ఆమెకు అన్ని రకాల చేదోడు వాదోడుగా నిలుస్తూ గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్న కుటుంబం అది. ఎక్కడైనా ఉద్యోగ అవకాశాలు యువతి, యువకులకు లభించేలా ఉన్నాయి అని తెలిసిన వెంటనే ఈ సేవలు అందుకోండి అని వారిని తట్టి లేపి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఉమ్మ గాని ఎల్ల గౌడ్. గ్రామంలో రైతు కూలీలు అవస్థలు పడుతున్నారని విషయం తెలుసుకొని తన సొంత ఖర్చుతో గ్రామంలో రెండు ఆటోలు ఏర్పాటు చేసి సేవలందించేందుకు సిద్ధమయ్యారు. పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి తో వారు చేస్తున్న సేవలో భాగంగా తెలిపిన విషయాలు ఇవి. ప్రస్తుతం ఉదయం 9 నుండి 9:30 వరకు ఒక ఆటో గ్రామ పంచాయతీ నుండి తొర్రూర్ కు బయలుదేరుతుంది. మరొక ఆటో ఇదే సమయంలో మహారాజుల కాలనీ నుండి రైతు కూలీలను తీసుకొని వెళ్లే అవకాశాన్ని కల్పిస్తూ సోమవారం రెండు ఆటోలను ప్రారంభించారు. ఇలాగే వృద్ధులకు కూడా అవకాశాన్ని కల్పిస్తామని అవసరమైతే మరో రెండు ఆటో ఏర్పాటు చేసి తీసుకు వెళ్ళటం జరుగుతుందని ఈ ఆటోలను గ్రామంలో ఉన్న పురుషులకు మాత్రమే అని ప్రత్యేకంగా ప్రకటించటం విశేషం. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ఉండటంతో మగవారు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పి సి డబ్ల్యూ న్యూస్ కు విన్నవించారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గానికి చేస్తున్న సేవలను చూసి మేము కూడా గ్రామానికి సేవ చేసే విధంగా ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు ఉమ్మ గాని పద్మ ఎల్ల గౌడ్. ఈ ఉచిత ఆటోలను సోమవారం నుండి ప్రారంభించగా విశేష స్పందన వచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. వీరి సేవలు ఎప్పటినుండో కొనసాగుతున్నాయని గ్రామస్తులు అనడం విశేషం. ఈ కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల రంగయ్య మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. వీరి సేవలు ఎప్పుడు ఇలాగే కొనసాగాలని మనసారా మనం కూడా కోరుకుందాం.

## రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు

# సంజీవని లాంటిది



**రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దు**

**పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం**

**నాడు రేషన్ కార్డులు ఇచ్చింది కాంగ్రెస్ నేడు మళ్ళీ ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం**

**దొర పాలించిన పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ఘనత బిఆర్ఎస్ పార్టీది**

**నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ 18 నెల్ల కాలం లోనే రేషన్ కార్డు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ**

**కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

**అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ అందించే బాధ్యత నాదన్న ఎమ్మెల్యే నాగరాజు**



**హన్మకొండ ఆగస్టు 11(పిసిడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా హసన్ పర్తి మండల మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2,55,56,65,66 డివిజన్ల, గ్రామాల పరిధి లోని లబ్ధిదారులకు సోమవారం హసన్ పర్తి కె డి ఆర్ ఫంక్షన్ హాల్ నందు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. తొలుత నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు రేషన్ కార్డ్ డీలర్లు, ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం మట్టెడ సునీత ఎమ్మెల్యే నాగరాజుకి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శు భాకాంక్షలు తెలిపారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ బిజెపి నుంచి ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతానగరం గ్రామ టిఆర్ఎస్, బిజెపి నాయకులు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగరాజు చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ, 104, 108, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు, రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వం పై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నదని అన్నారు. ఆరు గ్యారెంటీల ను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డివ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించు కోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామని రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని అన్నారు. చిత్త శుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరపున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సినిమా వేరు.. వ్యక్తిగతం వేరు: రష్మిక

సామాజిక మాధ్యమాల్లో ఎన్ని విమర్శలు ఎదురైనప్పటికీ దృఢంగా ఉండి.. నా కెరీర్‌పైనే దృష్టి పెడుతున్నానని అందాల తార రష్మిక అంటోంది. 'పుష్ప 2', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరుమీదుందీ భామ. ప్రస్తుతం మహిళా ప్రాధాన్య కథలతో బిజీగా గడుపుతున్న ఆమె.. తన భావోద్వేగాలను ప్రజల ముందు ప్రదర్శించడానికి ఇష్టపడనని అంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రష్మిక మాట్లాడుతూ.. నేను ఒక నటిని. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. నేను ఇంట్లో ఎలా ఉంటానో చూస్తే మీరు ఆశ్చర్యపోతారు. చాలా ఎమోషనల్ పర్సన్‌ని నేను. కానీ నేను నా భావోద్వేగాలను బయటికి చూపించను. ఎందుకంటే అభిమానులు నా దయా గుణాన్ని నా బలహీనత అనుకుంటారు. లేకపోతే నేను కెమెరాల కోసమే ఇదంతా చేస్తున్నా అనుకుంటారు. మనం ఎంత నిజాయతీగా ఉంటే.. అంత వ్యతిరేకత మనపై వస్తుంది. దీంతో పాటు నా చుట్టూ ఉండే నెగిటివిటీతో ప్రభావితం కాకుండా ఉండటానికి కూడా చాలా కష్టపడుతున్నానని



# ఈడీ ఆఫీసుకు రానా..

బెట్టింగ్ యాప్ ప్రమోషన్ల కేసుకు సంబంధించి ప్రముఖ హీరో దగ్గుబాటి రానా ఈ రోజు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. ఉదయం ఆయన ఈడీ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రస్తుతం అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నారు. యాప్ ల ప్రమోషన్లకు సంబంధించి అందుకున్న పారితోషికం, కమీషన్ల వివరాలపై ఆరా తీస్తున్నారు. కాగా, ఈ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఈడీ మొదటిసారి నోటీసులు పంపగా.. ముందస్తుగా నిర్ణయించిన పనుల వల్ల హాజరుకాలేనని, తనకు కొంత సమయం ఇవ్వాలని రానా అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో విచారణ తేదీని ఈ రోజుకు మార్చుతూ ఈడీ అధికారులు రెండోసారి సమన్లు జారీ చేశారు. తాజాగా రానా ఈడీ ఆఫీసుకు వెళ్లి అధికారుల ముందు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్ లకు ప్రచారం చేశారనే కేసులో సెలబ్రిటీలకు నోటీసులు పంపిన ఈడీ.. ఇప్పటికే ప్రకాశ్‌రాజ్, విజయ్ దేవరకొండ లను విచారించింది. ఈ నెల 13న నటి మంచు లక్ష్మి విచారణకు హాజరవుతారని సమాచారం.




# వందకోట్ల క్లబ్‌లో కింగ్‌డమ్

కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రబృందం ప్రకటించింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమాకు నాగవంశీ నిర్మాతగ వ్యవహరించగా.. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించింది. అయితే జూలై 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటిరోజు నుంచే బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు- మేకర్స్ ప్రకటించారు. దీంతో గీతా గోవిందం(రూ.130 కోట్లు-) తర్వాత రెండోసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన హీరోగా విజయ్ రికార్డును అందుకున్నాడు.

# సత్యదేవ్ కథానాకుడిగా ఆర్‌బి వర్కింగ్ టైటిల్

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు వెంకటేశ్ మహా. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో తీసిన ఈ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అయితే ఈ సినిమాల అనంతరం వెంకటేశ్ చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నట్లు- సమాచారం. ఈ సినిమా -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని మంగళవారం గంటలకు విడుదల చేయబోతున్నట్లు- చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది.




# మాస్ జాతర టీజర్ విడుదల




కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'భాను భోగవరపు దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో 'నాకంటూ ఓ చరిత్ర ఉంది..' అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. ఈ మాస్ మహారాజ్ పంచ్‌లు వేస్తోన్న టీజర్‌ను చూసిన వారు బాగుందని అంటున్నారు.

# బ్రహ్మానందంతో రామ్ చరణ్ దంపతులు



లెజెండ్ కమెడియన్ బ్రహ్మానందంకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సడన్ సర్‌ఫ్రైజ్ ఇచ్చాడు. ఆదివారం రామ్ చరణ్ తన సతీమణి ఉపాసనతో కలిసి బ్రహ్మానందం ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులతో కాసేపు కాలక్షేపం చేశారు. అయితే బ్రహ్మానందం చిన్న కుమారుడు సిద్ధార్ద్‌కు ఇటీవలే బిడ్డ జన్మించడంతో హస్య బ్రహ్మ మరోమారు తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే రామ్ చరణ్ దంపతులు ఆదివారం మధ్యాహ్నం బ్రహ్మానందం ఇంటికి లంచ్‌కి వెళ్లి వారి ఫ్యామిలీతో సరదాగా గడిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ఇప్పటికే వైరల్ అవుతున్నాయి. బ్రహ్మానందం కుటుంబానికి పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన నిర్మాతలు..



సినిమా ఇండస్ట్రీలో సమస్యలను పరిష్కరించడానికి నిర్మాతలు అందరూ కలిసి నేడు సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ తో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ఈ భేటీలో చిత్ర నిర్మాతలు పాల్గొన్నారు. సినీ పరిశ్రమలో నిర్మాతలు ఎదుర్కొంటున్న పరిస్థితుల గురించి వెల్లడించినట్లు సమాచారం. గత కొద్ది రోజులుగా తెలుగు సినీ పరిశ్రమలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలోనే ఈ భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్యంగా ఈ భేటీలో.. నిర్మాతలు బివిఎస్ఎన్ ప్రసాద్, డీవీవీ దానయ్య, కేఎల్ నారాయణ, ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్, నాగవంశీ, ఎర్నేని రవిశంకర్, విశ్వప్రసాద్, బన్నీవాసు, యూవీ క్రియేషన్స్ వంశీ, మైత్రి మూవీస్ చెర్రీ, వివేక్ కూచిభోట్ల సాహు గారపాటి ఈ సమావేశంలో భేటీ అయ్యారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ తన ఎక్స్ ఖాతా ద్వారా ఒక పోస్ట్ షేర్ చేస్తూ భేటీలో జరిగిన విషయాన్ని పంచుకున్నారు. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేష్ ట్విట్టర్ ఖాతా ద్వారా.." రాష్ట్ర సచివాలయంలో సినీ నిర్మాతలతో సమావేశం జరిగింది. సినీరంగ సమస్యలు, సినీ కార్మికుల ఆందోళనలపై నిర్మాతల నుండి వినతి పత్రం స్వీకరించాను. ఇరుపక్షాల అభిప్రాయాలను శ్రద్ధగా విని, ఈ అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి నివేదించి చర్చిస్తాను. అలాగే ప్రభుత్వం జోక్యం అవసరమైతే రాష్ట్రస్థాయిలో తగిన నిర్ణయం కూడా తీసుకుంటాము అని నిర్మాతలతో తెలిపాము. ఆంధ్రప్రదేశ్లో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది. స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ లు నిర్మించడానికి ముందుకు వచ్చే వారికి కూడా ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అంటూ కందుల దుర్గేష్ నిర్మాతలతో తెలిపినట్టు ఈ విషయాన్ని పంచుకున్నారు. ప్రస్తుతం ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. కార్మికుల సమ్మెపై ఆర్జీవీ ఇకపోతే ఇండస్ట్రీకి చెందిన బడా నిర్మాతలు అందరూ కూడా ఈ భేటీలో కనిపించారు. కానీ సినీ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నిర్మాత ఎస్సీ క్రియేషన్స్ అధినేత దిల్ రాజు ఈ భేటీకి హాజరు కాకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ఇక ఆయనతోపాటు సురేష్ ప్రొడక్షన్స్ అధినేత నిర్మాత సురేష్ బాబు కూడా ఈ భేటీకి హాజరు కాలేదు. మరి ఈ నిర్మాతలు ఈ భేటీకి హాజరు కాకపోవడానికి అసలు కారణం ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా సినీ ఇండస్ట్రీలో సినీ కార్మికులకు, సినీ నిర్మాతలకు మధ్య వాతావరణం వేడెక్కిన విషయం తెలిసిందే. ముఖ్యంగా సినీ కార్మికులు 30% వేతనం పెంచాలి అని డిమాండ్ చేస్తుండగా.. అటు నిర్మాతలు సినీ పరిశ్రమ ప్రస్తుతమున్న పరిస్థితిల్లో వేతనాలు పెంచడం కుదరదు అని స్పష్టం చేశారు. దీంతో సినీ కార్మికులు బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.